క్లుప్తంగా

ఉరుకుందలో భక్తుల సందడి

కౌతాళం: మండల పరిధిలోని ఉరుకుంద గ్రామంలో వెలసిన ఈరన్నస్వామి దర్శనానికి సోమవారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామి వారి మూలవిరాట్‌కు తెల్ల వారు జామున సుప్రభాతసేవ, మహామంగళ హారతి, పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి ఫలపుష్పాలతో అలంకరించారు.

రామలింగేశ్వరుడికి ధనుర్మాస పూజలు

మంత్రాలయం : స్థానిక శ్రీరామలింగేశ్వర స్వామికి ధనుర్మాస పూజలు నిర్వహించారు. సోమవారం అర్చకుడు వీరేష్ స్వామి ఆధ్వ ర్యంలో స్వామికి రుద్రాభిషేకం, నమక, చమక పూజలు గావించారు.

డెంగీ కేసు నమోదు



బాలుడి ఇంటి పరిసరాలను శుభ్రం చేయిస్తున్న వైద్య సిబ్బంది

గోనెగండ్ల: మండల పరిధిలోని గంజిహళ్లి గ్రామంలో మూడేళ్ల బాలుడికి డెంగీ వ్యాధి నిర్ధారణ అయినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబా తెలిపారు. సోమవారం వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బందితో కలిసి గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. మురుగు నీరు నిల్వ ఉన్న నీటిని తొలగించి దోమల మందును పిచికారీ చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటే శ్వర్లు, సూపర్‌వైజర్ పరమేష్, ఎంపీహెచ్‌ఓ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

గోనెగండ్ల : మండల కేంద్రం గోనెగండ్లలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామ స్తులు గానిగ బాషా, మాలిక్, సుభాన్ కోరారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రం గోనె గండ్లలోని పంచాయతీ కార్యాలయంలో ఇన్ చార్జ్ ఈఓ సతీష్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ రెండు నెలలుగా గ్రామం లో మంచినీరు సరఫరా సక్రమంగా లేకపోవ డంతో ప్రజలకు కష్టాలు తప్పడం లేదన్నారు. ప్రస్తుతం గ్రామంలో వారానికి ఒకసారి మాత్ర మే తాగునీటి సరఫరా జరుగుతుందన్నా రు.

రేషన్ డీలర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

గోనెగండ్ల : డీలర్ పోస్టులను శాశ్వత ప్రాతి పాదికన భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల లయ్యిందని, మండలంలో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ కుమార స్వామి సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలో 3 డీలర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఇందులో గోనెగం డ్లలో షాప్ నంబర్ 1320005కు ఓసీ–ఈ డబ్ల్యూఎస్(ఓపెన్), చిన్ననేలటూర్ షాప్ నం బర్ 1320009కు ఎస్టీ(ఓపెన్), బైలుప్పల షాప్ నెంబర్ 1320004కు ఎస్సీ(మహిళ) పోస్టులు ఉన్నాయని తెలిపారు. దీనికి ఇంటర్ పాసై ఉండి 18–40 ఏళ్ల మధ్య వయసు వారు అర్హులు అన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈనెల 30వ తేదీ లోపు ఆదోని ఆర్డీఓ కార్యాలయంలో నేరుగా గాని లేదా రిజిష్టర్ పోస్టు ద్వారా గాని దరఖాస్తు సమర్పించాలన్నారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

ఆదోని రూరల్: పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్‌ను అవమానపరి చిన అమిత్‌షాను పార్లమెంటు నుంచి బర్తరఫ్ చేయాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బి.తి క్కప్ప, కాటి కాపరి, బేగారుల సంఘం పట్టణ కార్యదర్శి యువరాజు డిమాండ్ చేశారు. సోమవారం ఆదోని పట్టణంలోని హిందూ శ్మశాన వాటిక చంద్ర ఘాట్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంలో నాయ కులు ఈరన్న, నాగేంద్ర, కృష్ణ, నాగరాజు, హుసేని, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

రైతు పోరాటాల అణచివేత శోచనీయం

ఎమ్మిగనూరుటౌన్: తమ సమస్యలపై పోరా టం చేసేందుకు ఢిల్లీలో పాదయాత్ర చేస్తున్న రైతులను అణచివేసేందుకు కేంద్రప్రభుత్వం ప్రయత్నించడం శోచనీయమని ఏఐకేఎంఎస్, ఐఎఫ్‌టీయూ నాయకులు సత్యన్న, బాలరాజు అన్నారు. సోమవారం పట్టణంలో ఏపీ రైతు సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక సోమప్ప సర్కిల్‌లో ధర్నా చేశారు. వారు మాట్లాడుతూ తమ సమస్యలపై పాదయాత్ర చేస్తున్న రైతులను 21రోజులుగా జైల్లో వుంచా రని, వారందరిని విడుదల చేయాలని డిమాం డ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘ నాయ కులు పెద్దారెడ్డి, నాగేంద్ర, ఈరన్న, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఆదోని అర్బన్: వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని ఆదోని డీఎస్పీ సోమన్న సూచించారు. సోమవారం పట్ట ణంలోని ఆస్పరి బైపాస్ రోడ్డులో విజిబుల్ పోలీ సింగ్–వెహికల్ చెకింగ్‌లో భాగంగా వాహనాల తనిఖీ చేపట్టారు. నంబర్ ప్లేట్‌లు లేని వాహనాలు, ఫ్యాన్సీ నంబర్ కలిగిన వాహన దారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రభుత్వం నిర్ణ యించిన నంబర్ ప్లేట్లు మాత్రమే కలిగి ఉం డాలని సూచించారు. రికార్డులు లేని వాహనా లకు జరిమానా విధించారు.

ఇసుక తోడేళ్లు!

- గంజిహళ్లి సమీపంలో హంద్రీ నుంచి ఇష్టానుసారంగా ఇసుక తరలింపు
- 50 ట్రాక్టర్లను అడ్డుకొని వెనక్కి పంపిన గ్రామస్తులు, అధికారులు
- అయినా ఆగని ఇసుక రవాణా
- గ్రామ టీడీపీ నేత కనుసన్నల్లోనే ఇసుక దందా!

గంజిహళ్లి వద్ద హంద్రీనదిలోకి ఇసుక కోసం ఈనెల 19న 50 ట్రాక్టర్లు రాగా గ్రామస్తులు వాటిని అడ్డుకున్నారు. ఇసుక ట్రాక్టర్ల వల్ల రోడ్లు, పొలాలకు వెళ్లే దారులు దెబ్బతింటున్నాయని ప్రజలు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, పోలీసులు, గ్రామస్తులు హంద్రీనదిలోకి వెళ్లి ఇసుకను లోడ్ చేసుకుంటున్న ట్రాక్ట ర్లను వెనక్కి పంపారు. దీంతో కొందరు ట్రాక్టర్ల యజమానులు ఇసుక రవాణాను నిలిపి వేశారు. అయితే టీడీపీ నాయకులకు చెందిన ట్రాక్టర్లు మాత్రం తరువాతి రోజు నుంచి యథా విధిగా హంద్రీ నది నుంచి ఇసుక అక్రమ రవా ణాను కొనసాగిస్తున్నాయి. ఇది టీడీపీ నేతల అక్రమార్జనకు ఒక నిదర్శనం.

గోనెగండ్ల : దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలన్న నానుడిని కూటమి నేతలు బాగా ఒంట బట్టించుకు న్నారు. అధికారంలో ఉన్నప్పుడే అక్రమంగానైనా సరే ఆర్థికంగా బలపడాలని గట్టిగా నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే దోపిడీకి తెర తీశారు. ముఖ్యం గా ఇసుక అక్రమ రవాణాతో చెలరేగిపోతున్నారు. ఉచిత ఇసుక పేరుతో హంద్రీనదిని ఇష్టానుసారంగా తవ్వేసి రాత్రి, పగలు తేడాలేకుండా ట్రాక్టర్లలో ఎమ్మిగ నూరు, ఆదోని, గోనెగండ్ల, నాగలపురం, అను మాపురం, ఆరేకల్లు తదితర ప్రాంతాల వారు యథే చ్ఛగా ఇసుకను తరలిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు.

రోజుకు 50కి పైగానే ట్రిప్పులు

కొందరు అక్రమార్కులు మండలంలోని గంజిహళ్లి దగ్గర ఉన్న హంద్రీనదిని తోడేసి అక్రమంగా ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. గ్రామం నుంచి గత కొద్ది రోజులుగా ప్రతి రోజు 100 ట్రిప్పులకు పైగానే ఇసు కను తరలించేవారు. అయితే గత వారంలో గ్రామస్తులు అడ్డుకున్న తరువాత కొందరు రవా ణాను నిలిపివేశారు. అయితే టీడీపీ నాయకుల ట్రాక్టర్లు మాత్రం ఇసుక రవాణాను కొనసాగిస్తు న్నాయి. రోజుకు 50 ట్రిప్పులకు పైగానే తరలిస్తు న్నట్లు తెలుస్తోంది. వీరు ట్రాక్టర్ ఇసుక దూరాన్ని బట్టి రేటు కట్టి విక్రయిస్తున్నట్లు సమాచారం. ఎమ్మి గనూరులో రూ.3,500, ఆదోని పరిసరాల్లో రూ.4,500 చొప్పున విక్రయించి సొమ్ముచేసుకుం టున్నారు.



గంజిహళ్లి హంద్రీలో ఇసుకను నింపుకునేందుకు సిద్ధంగా వున్న ట్రాక్టర్లు

భూగర్భజలాలు అడుగంటే ప్రమాదం

హంద్రీ నదిలోని ఇసుకను తరలిస్తే భూగర్భజ లాలు అడుగంటి పోయి వచ్చే వేసవిలో గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తే ప్రమాదం ఉందని గ్రామ స్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే గ్రామం లోని రోడ్లు, పొలాలకు వెళ్లే దారులు దెబ్బతింటు న్నాయని బోరుమంటున్నారు.

టీడీపీ నేతకు రూ.వెయ్యి సుంకం

గాజులదిన్నె ప్రాజెక్టులోకి మునక పోయిన భూమి తనదే నని ఓ వ్యక్తి ఒక ట్రాక్టర్ ట్రిప్పుకు రూ.500 వసూలు చేస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే ఆ గ్రామ టీడీపీ నేతకు ఒక ట్రిప్పుకు రూ.వెయ్యి సుం కం చెల్లిస్తేనే బండి లోడ్ అవుతుంది లేదంటే వెనక్కి పోవాల్సిందేనని గ్రామంలో చర్చ సాగుతుంది. ఆ టీడీపీ నేత చేతివాటానికి అడ్డుఅదుపు లేకుండా పో యింది. దీంతో ఇసుక అక్రమార్కులు ఆ నేతకు డబ్బు లు చెల్లించి ఇసుక తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఉన్నతా ధికారులు స్పందించి హంద్రీనది నుంచి ఇసుకను అక్ర మంగా తరలిస్తున్న ఇసుక వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తాగునీటి సమస్య ఎదురవుతుంది



హంద్రీనది గ్రామ సమీపంలో ఉంది. హంద్రీనది నుంచి ఇసుకను తరలిస్తే భూగర్భ జలాలు అడగింటి వచ్చే వేసవిలో గ్రామానికి తాగునీటి సమస్య వస్తుంది. దీనితో పాటు అధిక లోడ్‌తో ఇసుక ట్రాక్టర్లు ఇష్టాసారంగా వెలుతుండడంతో గ్రామంలోని రోడ్లు దెబ్బతింటున్నాయి. అలాగే పంట పొలాలకు వేళ్లే దారులు కూడా దెబ్బతింటు న్నాయి. తమ పంట పొలాలు, రోడ్లు దెబ్బతింటున్నాయని రైతులు ఫిర్యాదు చేశారు.

– వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శి, గంజిహళ్లి గ్రామం

ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు



సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుం టాం. ఇళ్లు నిర్మించుకునే వారికే ప్రభుత్వం ఉచిత ఇసుకను అమలు చేసింది. అం తేగాని అక్రమంగా ఇసుకను వ్యాపారం చేసుకోవడం కోసం కాదన్నారు. నిబంధ నలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మూడు రోజుల క్రితం గంజిహళ్లి హంద్రీనదిలోకి ఇసుకను అక్రమంగా తరలించేందుకు వచ్చిన ట్రాక్టర్లను వెనక్కి పంపాం.

– గంగాధర్, సీఐ గోనెగండ్ల

ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వద్దు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ఆదోని రూరల్: పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం–పీజీ ఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరి ష్కరించి అర్జీదారులను సంతృప్తి పరిచేలా చూడాలని సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆదేశిం చారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాల యంలో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం–పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించి డివిజన్‌లోని ఆయా మం డలాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వచ్చిన అర్జీ లను స్వీకరించారు. మండలంలోని ఆయాశాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలి యజేస్తూ గడువులోపు పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా చూడాలన్నారు. కార్య క్రమంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సర్వేయర్స్ శ్రీనివా సరావు, వేణుసూర్య, గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ రవికుమార్, ఆర్అండ్‌బీ డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గణితంలో పట్టు సాధించాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న హెచ్‌ఎం

నందవరం: విద్యార్థులు గణితంలో పట్టు సాధిం చాలని నందవరం హైస్కూల్ హెచ్‌ఎం శివరాం అన్నారు. జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరిం చుకుని సోమవారం నందవరంలోని ఉన్నత పాఠశా లలో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు నివాళులర్పిం చారు. గణితంలో ఆయన సేవలను కొనియాడారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు 'గణిత మేళా' నిర్వహించారు. ఉత్తమ నామునాలను తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బసవరాజు, శేఖ రప్ప, విజలక్ష్మి, సూర్యనారాయణ శెట్టి, నరసన్న, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల పనులు పునఃప్రారంభించాలి



ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌ను ముట్టడికి ర్యాలీగా వెళ్తున్న విద్యార్థి జేఏసీ నాయకులు

ఆదోని సెంట్రల్: ఆదోనిలో అర్ధంతరంగా నిలచిపో యిన మెడికల కళాశాల పనులను పునఃప్రారంభిం చాలని విద్యార్థి జేఏసీ నాయకులు షాబీర్ బాషా, శీను, లింగప్ప, ఉదయ్, అఖండ, రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం విద్యార్థి సంఘాల నాయకులు ఎమ్మెల్యే డా.పార్థసారథి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. వారు మాట్లాడుతూ ఆదోని అన్ని విధాలా అభివృద్ధి చేసి చుపుతానని చెపుతున్న ఎమ్మెల్యే ఇప్పటి వరకు మెడికల్ కళాశాల నిర్మాణం విషయంలో ఒక్క మాట కూడా మాట్లాడడం లేద న్నారు. వెనుక బడిన ప్రాంతమైన ఆదోని డివిజ న్‌లో మెడికల్ కళాశాల ప్రారంభిస్తే మెరుగైన వైద్య సేవలతో పాటు వైద్య విద్య అందుతుందని తెలి పారు. అనంతరం ఎమ్మెల్యేకు వినతి పత్రం సమరి ్పంచారు. మెడికల్ కళాశాలపై అసెంబ్లీలో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు శేఖర్, శివ, అశోక్, పవన్, శశి, మల్లికార్జున, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న డీఎస్పీ ఉపేంద్రబాబు

నందవరం : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తం గా ఉండాలని ఎమ్మిగనూరు సర్కిల్ డీఎస్పీ ఉపేంద్ర బాబు సూచించారు. అలాగే మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, వారి రక్షణ మనం దరి బాధ్యత అన్నారు. సోమవారం మండల పరిధిలోని ముగతి గ్రామంలో 167వ జాతీయ రహదారి సర్కిల్‌లో గ్రామస్తులకు సైబర్ నేరాలు, మహిళల రక్షణ, రోడ్డు నింబంధనలు, మత్తు పదా ర్థాలు తదితర అంశాలపై ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వ ర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. మహిళలు, చిన్నారులపై అఘాయి త్యాలు పెరిగాయని, వారిని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. మత్తు పదా ర్థాలకు యువత బానిస కావొద్దని సూచించారు.

కర్ణాటక మద్యం స్వాధీనం



పట్టుబడిన మద్యం, బైక్‌లతో ఎస్ఐ చంద్రమోహన్, పోలీస్ సిబ్బంది

కోసిగి: కోసిగి మండలంలోని వివిధ ప్రాంతాల్లో అక్ర మంగా కర్ణాటక మద్యం తరలిస్తుండగా దాడులు చేసి స్వాధీనం చేసుకున్నట్లు కోసిగి ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. సోమవారం మండలంలోని ఐరన్‌గల్ గేటు సమీపంలో డి.బెళగల్ గ్రామానికి చెందిన బోయ చిన్న నరసన్న, బోయ నాగరాజు అనే ఇద్దరు వ్యక్తులు బైక్ పై 22 బాక్స్‌లలో 2112 ఒరిజనల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ 90 ఎంఎల్ టెట్రా ప్యాకెట్లు తరలిస్తుండగా దాడులు చేసి పట్టుకున్నట్లు తెలిపారు. ఇందులో నాగరాజు అనే వ్యక్తి పరారు కాగా, చిన్న నరసన్నను అరెస్ట్ చేసి మద్యం స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే మండలంలోని మూగలదొడ్డి క్రాస్ రోడ్డు వద్ద అదే గ్రామానికి చెందిన బోయ హరి కృష్ణ అనే వ్యక్తి బైక్‌పై 6 బాక్స్‌లలో 576 టెట్రా ప్యాకెట్లు తరలి స్తుండగా దాడులు నిర్వహించగా నిందితుడు, మద్యం బైక్‌ను వదిలేని పరారై నట్లు తెలిపారు. నిందితుడి పై కేసు నమోదు చేసి, మద్యం, బైక్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



నరసింహ



హారతి

ఆదోని సెంట్రల్: కర్నూలు అవుట్ డోర్ స్టేడియంలో ఆదివారం జరి గిన బాల బాలికల కబడ్డీ ఎంపిక పోటీల్లో ఆదోనికి చెందిన విద్యా ర్థులు ఇద్దరు రాష్ట్ర స్థాయికి ఎంపికై నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి సుధాకర్ సోమవారం తెలిపారు. పోటీలకు బాలురు 60 మంది, బాలికలు 30 మంది క్రీడాకారులు హాజరు కాగా, బాలుర విభాగంలో యు.నరసింహ, బాలికల విభాగంలో రామ్‌నగర్‌కు చెందిన బి. హారతి ఎంపికయ్యారన్నారు. వీరు జనవరి 3 నుంచి 5వ తేదీ వరకు కర్నూలులో జరిగే పోటీల్లో పాల్గొంటారని చెప్పారు.

ఖోఖో పోటీల్లో ప్రతిభ



విద్యార్థినులతో ఉపాధ్యాయులు

కౌతాళం: ఆదోని రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఆదోని ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన జోనల్‌స్థాయి క్రీడా పోటీల్లో బదినేహాల్ జెడ్పీ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటారని ఇన్‌చార్జ్ హెచ్‌ఎం సిద్ధప్ప తెలిపారు. సోమవారం పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థినులకు వ్యాయమ ఉపాధ్యాయుడు నర్సిమరాజుతో కలిసి సన్మానం చారు. ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీల్లో బాలికల ఖోఖో, కబడ్డీ పోటీల్లో రజత పతకాలు సాధించారన్నారు.

మిర్చి రైతులను ఆదుకోవాలి

పెద్దకడబూరు : దేశ వ్యాప్తంగా రైతు విమోచన చట్టాన్ని తీసుకొని రావాలని రాష్ట్ర రైతు సంఘం గౌరవ అధ్యక్షుడు రామచంద్రయ్య, రాష్ట్ర కార్యదర్శి జగ న్నాథం డిమాండ్ చేశారు. మండల కేంద్రం పెద్దకడబూరులో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మబ్బు ఆంజనేయ అధ్యక్షతన సోమవారం రైతుల జిల్లా సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ జిల్లాలో మిరుప పంట ప్రధాన పంటగా మారిందన్నారు. రైతులు ఎకరానికి దాదాపు రూ. 2లక్షల వరకు అప్పులు చేసి పంటలను సాగుచేస్తున్నారన్నారు. మార్కెట్‌లో మిరుప పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో పెట్టుబడులు కూడా చేతికి అందక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్, కౌలురైతు జిల్లా కార్యదర్శి తిమ్మప్ప, సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు భాస్కర్‌యాదవ్, మండల కార్యదర్శి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

సేవాభావం



ఎమ్మిగనూరు ఆసుపత్రిలో గర్భిణులకు బ్రెడ్లు, పండ్లు అందజేస్తున్న సంఘం సభ్యులు



గంగవరంలోని చర్చిలో పాస్టర్ జీవన్‌బాబు మహిళలకు చీరలు అందజేస్తున్న దృశ్యం



ఎమ్మిగనూరులో నిరాశ్రయులకు బియ్యం, పండ్లు, నిత్యావసర సరుకులు అందజేస్తున్న అధ్యాపకులు

కోసిగి:క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. సోమవారం మండల కేంద్రం కోసిగిలో ప్రభుత్వ ఆసుపత్రిలో ద లవ్ ఆఫ్ గాడ్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో హాస్పిటల్‌లో డాక్టర్ మనోజ్‌కుమార్, డాక్టర్ రజిత సమక్షంలో 120 మంది గర్భి ణులు, బాలింతలు, అనాథలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. సంఘం సభ్యులు ఏసుక్రీస్తు ప్రత్యేక ప్రార్థన చేపట్టారు. పొరుగు వారిని ప్రేమించు, సహాయం చేస్తే అది మనకు మంచి జరుగుతోందని వివరించారు. అనంతరం ఆదోనిలో జనరల్ హాస్పిటల్, చైల్డ్, మదర్ హాస్పిటల్‌లలో కూడా 250 మందికి పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేపట్టారు. సం ఘం సభ్యులు ఉమేష్, ఈరన్న, గోవిందు, జయన్న, ఎరుకుల హనుమంతు, పాస్టర్లు సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

పేదలకు చీరలు పంపిణీ

నందవరం : మండల పరిధిలోని గంగవరం చర్చిలో క్రిస్మస్ ప ండుగ సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సోమవారం గ్రామంలో జోయల్ గాస్పల్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో ఫౌండర్, రెవరెండ్ జీవన్‌బాబు, పాస్టర్ భాస్కర్‌లు మహి ళలకు చీరలు అందజేశారు. చర్చి పెద్దలు పాల్గొన్నారు.

అనాథలకు నిత్యావసర సరుకుల పంపిణీ

ఎమ్మిగనూరుటౌన్: శ్రీనివాస రామానుజన్ జయంతిని పుర స్కరించుకొని సోమవారం స్థానిక ఎస్ఎంఎల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు మహబుబ్‌బాషా ఆధ్వర్యంలో అధ్యాప కులు అనాథలకు బియ్యం, నిత్యావసర సరుకులు, పండ్లు, బ్రెడ్లు అందజేశారు. అంతకుమునుపు కళాశాలలో రామాను జన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్‌తో పాటు డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యాథమ్యాటిక్స్ విభాగాధిపతి ఎస్ఎల్ ఖమర్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ ఎం సుశీలమ్మ, అధ్యాపకులు పాల్గొన్నారు.

27న జాబ్‌మేళా

ఆదోని రూరల్: పట్టణంలోని నాక్ శిక్షణ కేంద్రంలో ఈనెల 27న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపు ణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఎల్.ఆనంద్ రాజ్‌కు మార్ తెలిపారు.సోమవారం ఆయన మాట్లాడు తూ ఉద్యోగ మేళాలో బహుళజాతీయ కంపెనీ లైన టాటా క్యాపిటల్, సంగీత మొబైల్స్ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు.జిల్లాలో ఎస్ఎస్ సీ,ఇంటర్మీడియెట్, డిగ్రీ, డిప్లొమా,బీటెక్, ఎంబీఏ పూర్తి చేసిన వారు అర్హులన్నారు. జాబ్‌మేళాలో ఎం పికైన వారికి రూ.15 వేల నుంచి రూ.30 వేల దాకా జీతం ఉంటుందని చెప్పారు. మరిన్ని వివరాలకు 91774 13642 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఎమ్మిగనూరులో..

ఎమ్మిగనూరుటౌన్: స్థానిక ఎస్ఎంఎల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వ ర్యంలో ఈనెల 27న జాబ్‌మేళాను నిర్వహిస్తు న్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహబుబ్‌బా షా, జిల్లా స్కిల్‌డెవలప్‌మెంట్ అధికారి ఆనంద్ రాజ్‌కుమార్ సోమవారం తెలిపారు. ఈజాబ్ మేళాలో శ్రీరామ్‌చిట్స్, లైఫ్ ఇన్సూరెన్స్,యంగ్‌ఇం డియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు పాల్గొనను న్నాయన్నారు. 21 నుంచి 35 సంవత్సరాల్లోపు ఉన్న వారు అర్హులన్నారు. ఆసక్తి వున్న వారు జాబ్ మేళాకు హాజరుకావాలని కోరారు. వివరాలకు స్కిల్‌హబ్ కోఆర్డినేటర్ సుధాకర్‌బాబు సెల్ నం బర్ 88859 04099కు సంప్రదించాలని కోరారు.

బదిలీల్లో అందరికీ అవకాశం కల్పించాలి

ఆదోని సెంట్రల్: త్వరలో చెపట్టనున్న ఉపా ధ్యాయ బదిలీల్లో అందరికీ అవకాశం కల్పిం చాలని ఎస్టీయూ అదనపు ప్రధాన కార్యదర్శి ఎంసీ సుంకన్న కోరారు. సోమవారం ఎస్టీయూ కార్యాలయంలో ఆదోని, కౌతాళం మండల నాయకుల సమావేశం జరిగింది. వారు మాట్లా డుతూ ఉపాధ్యాయ బదిలీలను 2025 మార్చి 30వ తేదీ కటాఫ్ పెట్టడం వలన 2017లో బదిలీలు పొందిన వారు, 2023లో పదోన్నతుల ద్వారా దూర ప్రాంతాలకు వెళ్లిన వారు నష్ట పోయే ప్రమాదం ఉందన్నారు. బదిలీలను విద్యాసంవత్సరాలకు అనుగుణంగా జరపాలని కోరారు. ఎస్టీయూ అర్థిక కమిటీ సభ్యులు రామాంజినేయులు, ఎస్టీయూ నాయకులు వేణుగోపాలరావు, వెంకటేశ్వర్లు, కోటేశ్వరయ్య, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.